# యూదా

## ఉపోద్ఘాతము

బైబిల్‌లోని పుస్తకాలలో అత్యధికంగా అలక్ష్యం చేయబడు పుస్తకాలున్నాయా అంటే, యూదా పత్రికకు పరమగీతం గ్రంథం మాత్రమే ఒక ప్రత్యర్థిగా నిలువవచ్చు. బైబిల్‌లోని ప్రతి పుస్తకం సమాన వక్కాణింపునకు అర్హమైనదే అని వాదించడం ప్రమాదకరం కాగా, అట్లయినను ఎంతో కొంత అధ్యాయనం చేయబడటానికి ప్రతి పుస్తకం అర్హమైనదే అనే విషయం సత్యంగానే నిలుస్తుంది. దేవుడు తన కటాక్షము చొప్పున యూదా పత్రిక కూడ క్రొత్త నిబంధన ప్రామాణిక గ్రంథాలలో ఒకటిగా చేర్చబడుటను నిశ్చయపర్చాడు. గనుక క్రైస్తవ సమాజం ఈ పత్రిక విషయంలో తగు శ్రద్ధ వహించడానికి, ఇంతకు మించిన మరొక హేతువు లేదు. ఏది ఏమైనా, యూదా పత్రిక సాధారణ పత్రికలకును ప్రకటన గ్రంథానికిని మధ్య ఉంచబడిన ఒక చిన్న వివాదాత్మకమైన సాహిత్యమును మించినదై యున్నది. అది క్రైస్తవులు అనివార్యంగా ఆలకించాల్సిన ఒక సందేశమై యున్నది.

యూదా పత్రికకు అర్థవివరణ చెప్పేటప్పుడు అనుసరింపబడు తొలి మెట్టు, బైబిలు సంబంధంమైన ఇతర పుస్తకములకు వలెనే, ఈ పత్రిక తనను తాను ఎలా నివేదించుకొనుచున్నదని ప్రశ్నించుకొనడమై యున్నది. యూదా పత్రిక దాని చదువరి హృదయంపై ఎటువంటి ముద్ర వేస్తుంది? ఈ పత్రికను రాయడానికి గ్రంథకర్త ఎందుకు పూనుకున్నాడు? తన పాఠకులను ప్రోత్సహించదలచాడా? వారికి యింకా ఎక్కువ పరిపూర్ణంగా బోధించాలనేది అతని తాత్పర్యమై ఉండిందా? వారితో సదా కాలము నిలిచియుండు సత్సంబంధం నెలకొల్పాలని ఆశించాడా? పొంచియుండిన అపాయాల గూర్చి వారిని హెచ్చరించదలచాడా? ఇటువంటి ప్రశ్నలన్నింటికి ఆధునిక క్రైస్తవుడు సమాధానములు చెప్పగలుగుతూవుంటే, అతని అవగాహన అంతకంతకు అధికమవుతుంది. ఈ పత్రిక వ్రాయబడిన రెండు వేల సంవత్సరముల తరువాతి కాలంలో జీవిస్తూ, పత్రిక రచింపబడటానికి పిలుపునిచ్చిన పరిస్థితులకు పిలుపునివ్వడం అంత అల్పమైన కార్యమేమీ కాదు.

యూదా పత్రిక గ్రంథకర్తకు మరియ అతని తక్షణ శ్రోతలకును మధ్య గల సంబంధానికి సంబంధించిన గమనాత్మక శక్తులను ఆధునిక పాఠకులు ఎంత మేరకు బహాశోత్పత్తి చేయగలరో అంత మేరకు, వారు ప్రయోజన పడుదురు. అందుకే ఈ ప్రయాసమంతా సమర్థింపబడుతుంది. గ్రంథకర్త యూదా మరియు తన శ్రోతల మధ్య గల కొనసాగుచుండు సంబంధం నిలిపియుంచుకొనబడుతున్న విధానాన్ని, ఇతర విషయాలతోపాటు ఆధునిక పాఠకులు తెలిసికొనగోరుతున్నారు. అది ఎందుకు కొనసాగినట్టు? పత్రిక వ్రాయబడుచుండిన సమయంలో యూదా మరియు అతని పాఠకుల పరిస్థితుల ఏర్పాటు గూర్చిన గ్రహింపు ద్వారా, పత్రికలోని సందేశాన్ని తొలి పాఠకులు చదువుకొన్న విధానంలోనే నేటి చదువరులు సహితం చదువడానికి ప్రయత్నిస్తారు. చరిత్ర మరియు సాహిత్య సంబంధమైన సమస్యలను పరిష్కరించుకొనిన తరువాతే, ఈ పత్రికలోని సందేశం వారి సొంత క్రైస్తవ విశ్వాసం

మరియు ప్రవర్తన కోసం ముందు తరాలకు అందించబడగల అర్థం ఎలా కలిగియుంటుందని ప్రశ్నించడానికి ఆధునిక పాఠకులు ముందడుగు వేయగలుగుదురు.

## పత్రిక ఉద్దేశం

యూదా సంబోధిస్తున్న క్రైస్తవ సమాజాలు, గ్రంథకర్త ”భక్తిహీనులు” (వచనము 4) అని పిలుస్తున్న వారి చేత బెదరింపబడుచుండినవనే అభిప్రాయానికి రాడానికి ఈ పత్రికను ఆషామాషీగా ఒకసారి చదివితే చాలు. యూదా తన ఆక్షేపణను బహు తీవ్రతరంగా అభివ్యక్తం చేసాడు. బైబిలు సంబంధమైన పుస్తకములను మనము వరుసగా చదువుతూ ఉన్నట్లయితే, మనము కొన్ని పుటలు వెనుకకు వెళ్లునట్లు అతని మాటలు దాదాపుగా మనలను వెనువెంటనే పురికొల్పుతాయి. ఈ “భక్తిహీనుల” గూర్చి యూదా చెప్పదలచిన వివరము, కొట్టవచ్చినట్టుగా పేతురు “అబద్ధ బోధకులు” అని పిలిచిన వారిని గూర్చిన అదే విధమైన వివరమై యున్నది (2 పేతురు 2:1). క్రైస్తవ సమాజములకు ఇబ్బంది కలుగజేయుచుండిన వీరు వాస్తవంగా ఏ యే విషయాలు బోధించారో వాటి వివరాలను ఈ ఇరువురు గ్రంథకర్తలు కూడ మనకు తెలియజెప్పనప్పటికిని, వారు ఒకే గుంపునకు చెందినవారిని వర్ణించుచుండిరని అగుపిస్తుంది.

యూదా చెప్పుతున్న “భక్తిహీనులు” మరియు పేతురు సంబోధిస్తున్న “అబద్ధ ప్రవక్తలు,” క్రైస్తవులను వారి సొంత ప్రయోజనం కోసం ఉపయోగించుకున్నారు (యూదా 16; 2 పేతురు 2:14), మరియు అధికారమును/అధికారులను తృణీకరించారు (యూదా 8; 2 పేతురు 2:9–10). వారు దుర్నీతిపరులై యుండిరి. క్రైస్తవ సిద్ధాంతము క్రైస్తవ ఆచరణతో కలిగియున్న అన్యోన్య ఆధారమును వారు మసకబారజేసారు (యూదా 12, 13, 17–19; 2 పేతురు 2:13, 14). వారికి దేవదూతలను పోలిన తీర్పు తీర్చబడుతుంది (యూదా 6; 2 పేతురు 2:4). పేతురు తన రెండవ పత్రికలోను, యూదా తన పత్రికలోను సంబోధించిన సంఘములను అవే ఉపదేశములు, బహుశా అదే వ్యక్తులు సహితం, ప్రభావితం చేసినట్టు అగుపిస్తుంది. పరిస్థితి ఇలా వున్నట్లయితే, పేతురు తన రెండవ పత్రికను రచించునట్లు ప్రేరేపించిన అవే ఉద్దేశములు యూదా తన పత్రికను రచించునట్లు ప్రేరేపించి యుండునని ఒకరు అనుకొనవచ్చు. ఒక రచయితను ప్రేరేపించిన ఉద్దేశములను కనుగొనడం, రెండవ రచయిత రచించడంలో గల ఉద్దేశములను ఉత్తమంగా అర్థంచేసికోడానికి దోహదపడవచ్చు.

యూదా పత్రిక మరియు పేతురు రెండవ పత్రిక ఏదో ఒక విధంగా ఒకదానితో మరొకటి సుస్పష్టంగా పెనవేసుకొని యున్నవి. సంబంధిత ఆచూకీల ఆధారం కోసం మనము ఈ రెండు పత్రికల మూల గ్రంథం పాఠాలను అధ్యయనం చేయాల్సిందే. రెండు పత్రికలలోను అనేక విషయాలు సర్వసాధారణమై యున్నవనేది మాత్రం, నగ్నసత్యమై యున్నది. రుజువు బయలుపడుతుండగా, ఈ ఇరువురు గ్రంథకర్తలు ఒకే చోట, ఒకే కాలంలో జీవించారా, వారు ఒకరికొకరు సుపరిచితులై యుండిరి మొదలగు విషయాల్లో, ఈ రెండు పత్రికల మధ్య గల పోలికలను లేదా సామ్యములను వివరించడం ఎంతో మేలుచేసినదవుతుంది. ఇటువంటి సాధ్యత అరుదుగా అనూహ్యమైనదై యున్నది. సంఘము ఆరంభమైన తొలి సంవత్సరాల కాలములో, యెరూషలేములోని సంఘం గూర్చిన విషయాల్లో పేతురు

మరియు యూదా బహు శ్రద్ధగలవారై యుండిరి. ఈ రెండు పత్రికలు సంఘం ఆరంభమైన తొలి రెండు లేదా మూడు దశాబ్దముల కాలములో వ్రాయబడినవని చెప్పుకున్నట్లయితే, ఈ రచయితలు ఇరువురు కూడ ఒకరి కార్యకలాపములతో మరొకరు సుపరిచితులై యుండిరని చెప్పుకొనవచ్చు. ఈ రెండు పత్రికలు కూడ యూదీయ క్రైస్తవ్యము యూదయ నుంచి పరిసర ప్రదేశములకు విస్తృతమగుచుండిన తొలి రోజుల కాలములో రచింపబడినవైనట్లయితే, సాహిత్యపరంగా అవి ఎంతో గొప్ప అన్యోన్య ఆధారం కలవైయుండినవని వివరించడానికి అది తోడ్పతుంది. ఈ రెండు పత్రికలు ప్రామాణికంగా విశ్వసనీయమైనవని – పేతురు రెండవ పత్రిక ఈ పేరు గల అపొస్తలుని చేత వ్రాయబడిందనియు, యూదా పత్రిక యాకోబు సహోదరుని చేత, అందువలన ప్రభువు సహోదరుడు కూడ, వ్రాయబడిందనియు – మనము పరిగణిస్తాము గనుక, ఈ ఇరువురు కూడ వారి వారి పత్రికలు రచించుచుండిన సమయంలో యెరూషలేములో జీవించారని ఈ విషయమే మనకు సూచింపబడుతుంది.

నేటి పాఠకుడు యూదా మరియు పేతురు రెండవ పత్రికకు మధ్య గల సామ్యముల గూర్చి మాత్రమే కాదు, గాని తేడాల గూర్చి కూడ తెలిసికొనవలెనని ఆశిస్తాడు. ఈ పత్రికలను పరిశీలనగా పరీక్షించి చూచినప్పుడు, సంఘములు ఎదుర్కొనుచుండినవని రచయితలు పేర్కొనిన బెదిరింపులు కచ్చితంగా ఒకే విధమైనవి కావని బయల్పడుతుంది. ఇంకా, ఒక్కొక రచయిత ఆ యా సంఘాలకు స్వయంగా ముఖ పరిచితుడై యుండెననేది లేదా ప్రఖ్యాతినిబట్టి ప్రజలు ఎరిగియుండిరనేది కూడ సంభావ్యమై యున్నది. అందువలన ఈ ఇరువురు రచయితలు వెవ్వేరు కోణాల్లోను పరిధుల్లోను ప్రజలను ప్రభావితం చేసారు. కొన్ని సంఘాలకు పేతురు ఎక్కువ సార్థకంగా రాయగలిగాడు, అలాగే యూదా మరి కొన్ని సంఘాలకు ఎక్కువ సార్థకంగా రాయగలిగాడు. ఇరువురు రచయితలు అబద్ధ బోధకులు ప్రదర్శించిన ప్రభావం వలన అస్తవ్యస్తంగా మారిన పరిస్థితిని సంబోధించుటనుబట్టి ఈ రెండు పత్రికలు ఒకే విధంగా ఉన్నాయి. అట్లయినప్పటికిని, పేతురు రెండవ పత్రిక మరియు యూదా పత్రిక ప్రకారం సంఘములు ఎదుర్కొనుచుండిన అపాయము గూర్చి గల చెప్పుకోదగినన్ని సామాన్య అంశములు, సంఘములు ఎదుర్కొనుచుండిన ఈ వెవ్వేరు పరిస్థితులను ఒక ఉమ్మడి పత్రిక సరిపడునంతగా సంబోధించియుంటే సరిపోయేది కదా అనే తుది అభిప్రాయమును కలుగజేయకూడదు.

అబద్ధ బోధకులు (సన్నివేశంలోనికి నూతనంగా ప్రవేశించినవారు) అపొస్తలుల సందేశముతో రాజీపడుట ద్వారా, వారు క్రైస్తవ సమాజములకు మరియు వారు సేవించుచుండిన ప్రభువునకు మధ్య అడ్డంకులను అమర్చారనే విషయాన్ని వారి వారి సంఘాలు తెలిసికోవాలని ఇరువురు రచయితలు ఆశించారు (యూదా 20–21; 2 పేతురు 2:20, 21). పేతురు గాని, యూదా గాని, అబద్ధ బోధకులను వర్ణించుటలో పదాల గారడీ ఏమీ చేయలేదు. వారు తమ్మును తాము నివేదించుకొనిన విధానం కలవరము కలిగించునదైనప్పటికీ, సంఘములలో కలతలు రేపుచుండినవారు వివేకశూన్యములగు మృగముల కంటె తక్కువైనవారేమీ కాదు (2 పేతురు 2:12), "వారి కొరకు గాఢాంధకారము నిరంతరము భద్రము చేయబడి యున్నది" (యూదా 13), ప్రస్తుతం చర్చింపబడుతున్న ఈ రెండు పత్రికలలోని అబద్ధ బోధకులు ఒకే కోవకు చెందినవారై యుండిరనే విషయం దాదాపు స్పష్టంగా తెలుస్తుంది. యూదా పత్రిక మరియు పేతురు రెండవ పత్రిక ఏర్పాటు ఒకే

విధంగా ఉన్నదనేది వాస్తవమై యున్నప్పటికిని, దేని ఉద్దేశములు మరియు పద్ధతులు దానికే వెవ్వేరుగా ఉన్నాయి. అపొస్తలుల సాక్ష్యము కంటె వారి జ్ఞానమే అతీతమైందంటూ అబద్ధ బోధకులు చేసిన స్వాధికార ప్రకటనల గూర్చి, యూదా కంటె ఎక్కువగా, పేతురే ఆందోళన చెందుచుండెను (2 పేతురు 1:2–4, 8). క్రీస్తు ఆగమనము గూర్చినది మితిని మించిన గ్రహింపు, అబద్ధ బోధకులు ప్రభువు రాకడను కాదనునట్లు చేసియుండును (2 పేతురు 3:3–10). తన వంతుకు, తనకు పరిచయమున్న సంఘములను ఇబ్బంది పెట్టుచుండిన వారి భక్తిహీనమైన స్వాధికార ప్రకటనలు మరియు ప్రవర్తనను ఎదుర్కొనడం విషయంలో తన శ్రోతల చేత ఎంతో కాలంగా గౌరవింపబడుచుండిన యూదీయ సాహిత్యంలో యూదా విన్నవించుచున్నాడు. ఏ పత్రిక విశిష్టత, దానికే ఉన్నది.

అపొస్తలిక విశ్వాసం, వారి తొలి ఉపదేశకులకు సంపూర్ణ అందుబాటులో ఉండిందనే విషయాన్ని యూదా మరియు పేతురు తమ పాఠకులకు జ్ఞాపకం చేసారు (యూదా 3; 2 పేతురు 1:2–3). ఇందుకు పరస్పరం విరుద్ధమైన స్వాధికార ప్రకటనలు చేయబడినప్పటికీ, సత్యమును గూర్చిన జ్ఞానము వారికి కొదువయై యుండలేదు. నాశనకరమగు విమత బోధలు పరిచయము చేసిన ఎవరినైనను తమ పాఠకులు నిరాకరించాలని ఈ ఇద్దరు రచయితలు వారిని బ్రతిమాలారు (యూదా 4; 2 పేతురు 2:1). "పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ నిమిత్తము వా(మీ)రు పోరాడవలెనని వారిని (మిమ్మును) వేడుకొనుచు వారికి (మీకు) వ్రాయవలసిన అవసరం" రచయితలకు అవసరమై యుంటుంది (యూదా 3).

## శ్రోతలు

యూదా తన పత్రికను మొత్తంమీద, "తండ్రియైన దేవుని యందు ప్రేమింపబడి, యేసు క్రీస్తునందు భద్రము చేయబడి పిలువబడినవారికి శుభమని చెప్పి" వ్రాయుచుండగా (యూదా 1), ఆయన నిర్నిబంధంగా క్రైస్తవ ప్రపంచానికి వ్రాయుచుండలేదని అబద్ధ బోధకుల గూర్చి ఆయన ఇచ్చిన వర్ణన సూచిస్తుంది. తన మనస్సులో నిర్దిష్టమైన పాఠకులుండిరి, ప్రేరేపింపబడని యూదీయ అప్రామాణిక గ్రంథములలో నుంచి ఆయన ఎత్తి చెప్పడం ఇందుకు ఒక సూచనయై యున్నది. అతని పాఠకులు యూదీయ విశ్వాసులై యుందురని ఆయన ఆశించిన విషయం స్పష్టమవుతుంది. ఐతియొపీయుడైన నపుంసకునితో లేదా మోషే అని అనుకొనబడుచుండిన వానితో, యూదా ఎత్తి చెప్పిన అప్రామాణిక గ్రంథములతో అన్యజనులైన విశ్వాసులు సుపరిచితులై యుండుట సంభావ్యము కాదు.

పేతురు రెండవ పత్రిక మరియు యూదా పత్రిక యొక్క అసలైన పాఠకులు ఒక దానితో మరొకటి చేరువలో ఉండిన భౌగోళిక ప్రదేశాల్లో జీవించుచుండిరని సూచించడం సహేతుకమే ఔతుంది. పత్రికలలో ప్రదర్శింపబడుతున్న సాహిత్యపరమైన అన్యోన్య ఆధారం మరియు వారు సంబోధిస్తున్న ఒకే విధమైన ఆందోళనల గూర్చిన హేతువును, ఇది కొంత మేరకు వివరిస్తుంది. యూదా పత్రిక మరియు పేతురు రెండవ పత్రిక, మరియు యాకోబు పత్రిక కూడ, దాదాపుగా ఒకే కాలంలో, సంఘ జీవితంలోని తొలి రోజుల్లో, అన్యజనులు చెప్పుకోదగినంత పెద్ద సంఖ్యలో క్రీస్తునంగీకరింపక మునుపు, వ్రాయబడినవనేది వివాదస్పదమైన విషయమై యున్నది. యూదా తన పాఠకులతో

కలిగియుండిన వ్యక్తిగత సంబంధాన్ని ఆయన రాస్తున్న ప్రారంభ పలుకులు సూచిస్తున్నాయి. "మీకు వ్రాయవలెనని విశేషాసక్తిగలవాడనై ప్రయత్నపడుచుంటిని" అని ఆయన రచించాడు. ఆ తరువాత, "పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ నిమిత్తము మీరు పోరాడవలెనని మిమ్మును వేడుకొనుచు మీకు వ్రాయుచున్నానని" చెప్పాడు (యూదా 3). "మీరు" మరియు "నేను" అనే సర్వనామములు సర్వసాధారణమైనవై యున్నవి. యూదా సర్వ సాధారణమైన శ్రోతలకు వ్రాయుచుండెననుటలో కొంత అర్థమున్నది.

## పత్రిక రచయిత

ఈ పత్రిక రచయిత తననుతాను "యేసు క్రీస్తు దాసుడును, యాకోబు సహోదరుడునైన యూదా" అని గుర్తించుకొనుచున్నాడు (యూదా 1). పరిచయ వాక్కులు ఆధునిక పాఠకుని కోణంలో చూస్తే అంత సంతృప్తినీయకపోవచ్చు (యూదులలో యూదా అనేది ఒక సర్వసాధారణమైన నామమై యుండినది), కాని తననుతాను తన తొలి పాఠకుల ముందు గుర్తించుకొనుట చాలని రచయిత భావించినట్లు బయలుపడుచున్నది. ఆది సంఘంలో, కనీసం యూదీయ క్రైస్తవులుండిన సంఘాల్లో, యాకోబు పేరును పేర్కొనడం, యాకోబు పత్రికను, అనగా, ప్రభువు సహోదరుడైన యాకోబు వ్రాసిన అదే వ్యక్తిని గుర్తుచేసి యుండును. యాకోబు అత్యధికంగా సుపరిచితుడై యుండినందు వలన, యూదా పత్రిక రచయిత తననుతాను తన సహోదరుని అధికారము మరియు పేరుతో గుర్తించుకున్నాడు. మార్కు 6:3లో, యేసు మరియు యాకోబు సహోదరుడొకడు, యూదా అయియున్నాడని పేర్కొనబడి యున్నది. ఆంగ్లాములో Jude అనేది, ఆంగ్లములో Judas యొక్క కుదింపబడిన రూపమై యున్నది. మార్కు 6:3లో గల సహోదరుల జాబితాలో ఈయన మూడవ వ్యక్తి మరియు మత్తయి 13:55లో గల సహోదరుల జాబితాలో నాలుగవ వ్యక్తి. యేసు కుటుంబముతో పరిచయమున్న ఎవరికైనను, యూదా తనను తాను యాకోబు సహోదరుడుగా గుర్తించుకుంటే, అది చాలినదై యుండినది.

లూకా తన రెండవ గ్రంథమును (అపొస్తలుల కార్యములు), సంఘ వ్యవస్థాపన మరియు అభివృద్ధితో వ్యవహరిస్తున్న సంపుటిని, పరిచయము చేస్తూ, యేసు సహోదరులు విశ్వాసులయ్యారని చెప్పడానికి తన తొలి సూచన నిచ్చాడు. యెరూషలేములోని మేడగదిలో, యేసు ఆరోహణుడైన పిదప, అపొస్తలులు మరియు ఇతర విశ్వాసులతో కూడ యేసు సహోదరులు కూడుకొని యుండిరని ఆయన చెప్పుచున్నాడు (అపొస్తలుల కార్యములు 1:14). వారి సహోదరుడు వారికి ప్రభువై, ఇశ్రాయేలు యొక్క మెస్సీయయై యుండెనని కూడ వారు ఈ పాటికి విశ్వసించారనేది సంబంధిత ధ్వనింపై యున్నది. లూకా తన కథనమును విప్పుచూ, యాకోబు యేసు సహోదరులలో ఒకడు, యెరూషలేము సంఘములో ఒక నాయకుడయ్యాడనే విషయాన్ని విదితం చేసాడు. ఈ యాకోబు యెరూషలేము సమావేశ సమయంలోను (అపొస్తలుల కార్యములు 15:13–21), అపొస్తలుల కార్యముల గ్రంథంలోని తరువాతి పుటల్లోను అగుపిస్తున్నాడు (అపొస్తలుల కార్యములు 21:18; 1 కొరింథీయులకు 15:7; గలతీయులకు 1:19; 2:9, 12 చూడుము). యేసు సహోదరుల గూర్చి ఇంతకు మించిన ప్రస్తావన అపొస్తలుల కార్యముల గ్రంథంలో మరొకటి లేదు.

కొన్ని సంవత్సరములు గడిచిన తరువాత పౌలు తన మిషనేరీ ప్రయాణాలు

చేపట్టిన మీదట (సుమారుగా క్రీ.శ. 57లో) ఆయన కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రికను రచించాడు. యేసు సహోదరులు, వారిలో యూదా కూడ ఉన్నాడు, సంచాలక మిషనేరీలయ్యారని ఈ పత్రిక సూచిస్తుంది (1 కొరింథీయులకు 9:5). యూదా గూర్చి, అనగా యాకోబు సహోదరుని గూర్చి, అతని నామము ధరించి యున్న పత్రికకు వెలుపల, మనకు ఇంత మేరకు తెలియును. ఇతరమైన సమాచారము లేనందు వలన, యూదా పత్రిక గ్రంథకర్త యోసేపు మరియు మరియ కుమారుడు, యాకోబు సహోదరుడు, మరియు యేసుకు సవతి సహోదరుడైయున్నాడనే అభిప్రాయన్ని ఏర్పరచుకొనడం సహేతుకమవుతుంది. సమాజంగానే, ఈ తుది అభిప్రాయం తర్కింపబడుతున్నది, కాని ఇందుకు విరోధంగా తలెత్తిన ఆక్షేపణలలో ఏదియు పరిష్కరింపబడజాలనిది కాదు.

## యూదా పత్రిక రచింపబడిన తేదీ మరియు పేతురు రెండవ పత్రికతో దానికి గల సంబంధం

యూదా తన పత్రికను రాసిన కచ్చితమైన తేదీ నిశ్చయంగా తెలియదు. పత్రికలో గల వివరములు సహితం ఒక నిర్దిష్టమైన సమయాన్ని సూచించడానికి చోటియ్యడం లేదు. భౌగోళ సంబంధమైన స్థలములు లేదా చారిత్రాత్మక సంఘటనలేవియు పేర్కొనబడ లేదు. చెప్పుకోదగినంత మేరకు యూదా పత్రిక రచింపబడిన తేదీకి సంబంధించిన ప్రశ్నలు రెండవ పేతురు పత్రికపై ఆధారపడి యున్నవి.

యూదా పత్రికను మరియు పేతురు రెండవ పత్రికను పోల్చి చూచినప్పుడు, ఈ రెండింటి నడుమ సాహిత్యపరమైన సంబంధం ఎంతో కొంత ఉన్నదనే విషయం విదితంగా స్పష్టమవుతుంది – అనగా, ఈ ఇరువురు గ్రంథకర్తలలో ఒకరు ఇతరులు రచించిన పత్రికల గూర్చి ఎరిగియుండిరి మరియు వాటిని ప్రయోగించుకున్నారు. ప్రత్యామ్నాయంగా, ఈ ఇరువురు కూడా వారి వారి రచనల కొరకు ఒకే మూలాధారమును ఉపయోగించుకొని యుందురు. విషయమేదైనా, వారు నిరసిస్తున్న అబద్ధ బోధకుల గూర్చి ప్రతి గ్రంథకర్త ఇచ్చుచున్న వర్ణన యాదృచ్ఛికమైనదై యుండటానికి చాలా వరకు ఒకే విధమైనదై యున్నది. యూదా పత్రికలోని మొత్తం 25 వచనములలో, 15 వచనములు రెండవ పేతురు పత్రికలోని విషయాలతో చెప్పుకోదగినంత సమానాంతరములుగలవై ఉన్నాయి. ఇంకా, అబద్ధ బోధకులను నిరిసించుటలో, ఈ ఇరువురు గ్రంథకర్తలు ఒకే సాదృశ్యములను మరియు అభిప్రాయాలను ప్రయోగించారు. సరికదా, వాటిని దాదాపుగా ఒకే వరుస క్రమంలో కూడ ఉంచారు. వారు సంబోధించిన సంఘములు ఎదుర్కొనుచుండిన బెదరింపులను వారు ఒకే విధంగా గమనించారు. దేవుడు గతంలో అవిధేయులైనవారికి తీ ర్చిన విధంగానే, ఈ అబద్ధ బోధకులకు కూడ తీర్పు తీర్చునని ఇరువురు తర్కించారు. వారి సందేశములకు సాయపడు నిమిత్తము ఈ ఇరువురు గ్రంథకర్తలు దేవుడు దేవదూతలకును, సొదొమ గొమొఱ్ఱా పట్టణములకును తీ ర్చిన తీర్పును ఉపయోగించుకున్నారు. పోలికలు గల విషయాలు ఇచ్చట నుంచి ముందుకు సాగుచుండును. పేతురు రెండవ పత్రిక మరియు యూదా పత్రిక మధ్య సాహిత్య సంబంధమైన పరాధీనత ఉన్నదనే విషయం పండితోత్తముల చేత అరుదుగా ప్రశ్నింపబడుతుంది.

| యూదా పత్రికకు పేతురు రెండవ పత్రికకుగల సామ్యములు | | |
|---|---|---|
| యూదా | | పేతురు రెండవ పత్రిక |
| 4 | అబద్ధ బోధకులు ప్రభువును కాదనుట. | 2:1 |
| 4 | వారి ఖండన ఏనాడో నిర్ధరింపబడింది. | 2:3 |
| 6 | తిరుగుబాటుచేయు దేవదూతలు తీర్పు దినము వరకు అంధకారములో ఉంచబడి యున్నారు. | 2:4 |
| 7 | సొదొమ, గొమొఱ్ఱా పట్టణములు తీర్పును సూచించు ఉదాహరణములై యున్నవి. | 2:6 |
| 8 | ఈ మనుష్యులు తమ శరీరములను మలినము చేసికొనుచు అధికారులను తృణీకరిస్తారు. | 2:10 |
| 9 | దేవదూతలు ఇతరుల మీదికి అడ్డుగా వచ్చు తీర్పును తీసికొనిరారు. | 2:11 |
| 10 | వారికి అర్థంకాని విషయాల గూర్చి వారు దూషిస్తారు. | 2:12 |
| 10 | వారు సహజ ప్రవృత్తులుగల ప్రాణులు, అహేతుకమైన జంతువులు. | 2:12 |
| 11 | వారు బిలాము అవలంబించిన తప్పుడు త్రోవను అవలంబిస్తారు. | 2:15 |
| 12 | వారు మీతో కలిసి విందారగించునప్పుడు దాగియున్న దొంగ మెట్టలై యున్నారు. | 2:13 |
| 12 | వారు గాలికి కొట్టుకొనిపోవు మేఘములై యున్నారు. | 2:17 |
| 13 | వారి కోసం కటిక చీకటి భద్రముచేయబడి యున్నది. | 2:17 |
| 16 | వారు తమ సొంత దురాశలను అనుసరిస్తూ దురహంకారంతో మాటలాడుదురు. | 2:18 |
| 17 | అపొస్తలుల చేత పలుకబడిన మాటలు జ్ఞాపకముచేసికొనుడి. | 3:2 |
| 18 | అంత్య దినములలో వారి సొంత దురాశలను అనుసరించు పరిహాసకులుందురు. | 3:3 |

| పేతురు తన సాదృశ్యములను కాలక్రమానుసారంగా ఏర్పాటుచేసాడు, అయితే యూదా అలా చేయలేదు | |
|---|---|
| యూదా పత్రిక | పేతురు రెండవ పత్రిక |
| 1. అరణ్యములోని ఇశ్రాయేలీయులు (వచనము 5) | 1. — |
| 2. తిరుగుబాటుదారులైన దేవదూతలు (వచనము 6) | 2. తిరుగుబాటుదారులైన దేవదూతలు (2:4) |
| 3. — | 3. నోవాహు (2:5) |
| 4. సొదొమ, గొమొఱ్ఱా పట్టణములు (వచనము 7) | 4. సొదొమా, గొమొఱ్ఱా పట్టణములు (2:6) |
| 5. — | 5. లోతు (2:7, 8) |
| 6. మోషే (వచనము 9) | 6. — |
| 7. కయీను (వచనము 11) | 7. — |
| 8. బిలాము (వచనము 11) | 8. బిలాము (2:15, 16) |
| 9. కోరహు (వచనము 11) | 9. — |
| 10. హనోకు (వచనము 14) | 10. — |

పేతురు రెండవ పత్రిక తొలుత వ్రాయబడిందనియు, పేతురు మాటలు మరియు సాదృశ్యములలో కొన్నింటిని యూదా తన సొంత సదుద్దేశం కొరకు సానుకూలపర్చుకున్నాడనియు బైబిలు విద్యార్థులు అనేక సంవత్సరముల వరకు వాదించారు. ఈ లెక్క చొప్పున ఒక మంచి వ్యాజ్యమే తయారు చేయబడవచ్చు. పేతురు రెండవ పత్రికను యూదా వినియోగించుకున్నాడని చెప్పెడివారు వారి వాదమునకు రెండు ప్రధాన విషయాలను ఆధారంగా చేసికొంటారు: (1) తాను రచించిన దానంతటికి వారు

మద్దత్తు పలుకవలసిందిగా యూదా అపొస్తలులను విన్నవించుకున్నాడని అగుపిస్తుంది (వచనములు 17-18) వచనములలోని "అపొస్తలులు" నిర్దిష్టంగా పేతురు రెండవ పత్రికను సూచిస్తుందని, వాదింపబడుతుంది. పేతురు మాటలపై గల తన పరాధీనతను యూదా నిగూఢంగా అంగీకరిస్తున్నాడు. (2) పేతురు, క్రీస్తు అపొస్తలుడై యుండుట మాత్రమే గాక, సంఘంలో యూదా కంటె ఎక్కువ పేరెన్నికగన్న నాయకుడై యుండినందు వలన, యూదా మాటలను మరియు సాదృశ్యములను పేతురు ప్రయోగించుకున్నాడనుటకు బదులుగా, యూదాయే పేతురు మాటలను మరియు సాదృశ్యములను ఎక్కువగా ప్రయోగించుకున్నాడని చెప్పుకొనవచ్చు.

ఇటీవలి కాలంలో, రెండు పత్రికల నడుమ గల సాహిత్యపరమైన సంబంధాల సూక్ష్మపరిశీలనల ఆధారంగా, యూదా పత్రిక పేతురు రెండవ పత్రికను అనుకూలించుకున్నదని చెప్పుకొనుటకు బదులుగా, పేతురు రెండవ పత్రికను కొంత మేరకు, యూదా మాటలకు ఒక పొందికగా, అర్థంచేసికొనడం సులభమని పండితోత్తములు తర్కించారు. ఒక సంగతి, పేతురు రెండవ పత్రికను యూదా తన పత్రికకు ఆధారంగా తీసుకున్నట్లయితే, ఆ పత్రికను యూదా ఎందుకు సంక్షిప్తం చేసాడో అర్థంచేసికొనడం కష్టం. పేతురు రెండవ పత్రికను యూదా సంక్షిప్తం చేయడానికి బదులుగా, యూదా పత్రికను పేతురు విస్తృతము చేయుట ఎక్కువ సంభావ్యంగా ఉన్నది, సంబంధిత తర్కము కూడ ఇదే ధోరణిలో కొనసాగుతుంది. ఇంకా, ఇట్టి వాదోపవాదములలో ఒక సూక్ష్మమైన, ప్రతి పత్రిక యొక్క గ్రీకు మూల గ్రంథ పాఠములోని ఒక మాటకు మరొ మాటకు మధ్యగల తారతమ్యము పోల్చబడినదను వాదము కలదు. అది ఎక్కువగా ఆత్మగత తీర్పునకు పిలుపునిచ్చుచున్నది. అట్లయినను, పాండిత్యమును దెలిపెడి వ్యాఖ్యానములలో యూదా పత్రికయే మొదట వ్రాయబడిందనే దృక్పథము ప్రబలియున్నది.[1] పేతురు రెండవ పత్రిక మరియు యూదా రాసిన పత్రిక కొరకు కూడ మూడవ సమష్టి మూలాధారము ఉపయోగించుకొనబడిందని కొందరు వాదిస్తుంటారు, ఇట్టి సాధ్యత బొత్తిగా కొట్టివేయబడజాలదు.

యూదాను, యాకోబు సహోదరుడైనవానిని, తన పేరు గల పత్రిక యొక్క గ్రంథకర్త కాదని చెప్పెడివారు, సర్వసాధారణంగా పేతురు రెండవ పత్రికకు గ్రంథకర్త పేతురు కాదని కొట్టివేయుదురు. రెండు పత్రికలలోను ఆధ్యాత్మిక విద్వావాదమునకు సంబంధించిన బోధకుల గూర్చి గమనించి, ఈ రెండు పత్రికలు కూడ మొదటి శతాబ్దము ముగింపు లేదా రెండవ శతాబ్దము తొలి రోజుల్లో వ్రాయబడినవని అనేక మంది విద్వాంసులు చెప్పుదురు. ఏది ఏమైనా, యూదా పత్రికలో మరియు పేతురు రెండవ పత్రికలో అధ్యాత్మిక విద్వావాదమునకు సంబంధించిన బోధలు లేవనే విషయాన్ని పండితులు ఇతోధికంగా గుర్తిస్తున్నారు. కేవలము "జ్ఞానము" (*gnōsis*) అనే పదం వాడబడినంత మాత్రాన అది అధ్యాత్మిక విద్వావాదనకు సంబంధించిన ఖండనతో సమానం కాదు. ఉదాహరణ ఆధ్యాత్మిక విద్వావాదంలో ద్వైతవాదము, ఆవశ్యకమైన ఒక అంతర్భాగమై యున్నది. ద్వైతవాదము పదార్థమునకును ఆత్మకును మధ్య గల తీవ్ర తారతమ్యమును సూచిస్తుంది; భౌతికమైనదై స్వత:స్సిద్ధంగా చెడ్డదని దృష్టింపబడుతుంది, అయితే ఆత్మసంబంధమైనది, మంచిది. పేతురు రెండవ పత్రికలోనైతేనేమి లేదా యూదా పత్రికలోనైతేనేమి ద్వైతవాదము గూర్చిన రుజువు లేదు. పేతురు రెండవ పత్రిక పేతురు మరణము తరువాత వ్రాయబడిందని చెప్పడానికి ఆ

పత్రికను వర్ణించు హెల్లేనీయులకు సంబంధించిన భాష ఒక వాదముగా ఉపయోగపడదు, సరికదా ఆధ్యాత్మిక విద్వావాదం సంఘాలను ప్రభావితం చేసిందను విషయంలో కూడ అదొక వాదంగా నిలువజాలదు.

ఈ రెండు పత్రికలు అనేక సంవత్సరముల కాల వ్యవధి చేత, బహుశా కొన్ని దశాబ్దముల చేత వేరుచేయబడి యున్నవనేది యూదా పత్రిక మరియు పేతురు రెండవ పత్రిక మధ్య గల సాహిత్యపరమైన సంబంధాన్ని బహిరంగపరచువారి కొందరి ఉద్ఘాటింపబడని తలంపై యున్నది. ఇట్టి తర్కము సర్వసాధారణంగా పేతురు రెండవ పత్రిక మారుపేరుతో, రెండవ శతాబ్దము కాలములో ప్రకటింపబడిందనే తుది అభిప్రాయముపై ఆధారపడినదై యున్నది. యూదా పత్రిక, యూదులైన శ్రోతలకు సంబోధింపడిందనియు[2] పేతురు రెండవ పత్రిక అన్యజనులకు సంబోధింపబడిందనియు[3] తర్కింపబడుతుంది. విషయం ఇదైనట్లయితే, పేతురు రెండవ పత్రికను రచించిన ఒకని చేత లేదా కొందరి చేత యూదా పత్రిక ప్రయోగించుకొనబడక మునుపు ఆ పత్రిక ప్రతి స్థలంలో ప్రసారమవుటకు సమయం అవసరమవుతుంది. పేతురు రెండవ పత్రిక ప్రయోగించుకొనబడక మునుపు ఆ పత్రిక ప్రతి స్థలంలో ప్రసారమవుటకు సమయం అవసరమవుతుంది. పేతురు రెండవ పత్రిక మారు పేరుతో ప్రచురింపబడినట్లయితే, ఈ రెండు పత్రికలు రచింపబడిన తేదీల మధ్య సుదీర్ఘంగా పొడిగింపబడిన వ్యవధి ఉన్నట్లయితే, ఇట్టి వాదము గట్టి వాదమై అవుతుంది. ఏది ఏమైనా, ఈవాదోపవాదములలో ఏదియు వివాదాస్పదము కానిది కాదు; రెండూ కూడ తీవ్రమైన సవాలుతో కూడినవై ఉన్నాయి.

వాటి సాహిత్యపరమైన పరాధీనత పరిగణలోనికి తీసికొనబడునట్లు పేతురు రెండవ పత్రిక మరియు యూదా పత్రిక రచింపబడిన తేదీల మధ్య పొడిగింపబడిన కాలమును తప్పనిసరి షరతుగా కోరడం అంత ఆవశ్యకమేమీ కాదు. ఈ రెండు పత్రికలు దరిదాపుగా ఒకే కాలములో రచింపబడినవని వాటి మధ్య గల సామ్యములు సూచిస్తున్నాయని ఒకరు వాదింపవచ్చు. ఈ రెండు పత్రికలు కూడ ఈ ఇరువురు గ్రంథకర్తలు యెరూషలేములో ఉన్నప్పుడు రచింపబడి యున్నట్లయితే, ఆ పట్టణంలోని యూదుల సంఘంలో మాత్రమేగాక చుట్టుప్రక్కల ఉండిన ప్రదేశాల్లో సహితం నాయకులుగా పనులు చేస్తూ, ఈ ఇరువురిలో ఒకరు మరొకరి కొన్ని పదములను ప్రయోగించుకొనడానికి ఎంపిక చేసికొనియుందురని అర్థంచేసికొనడం కష్టమైన విషయమేమీ కాదు. ఇంకా ఇతరమైన ఏ కారణమునుబట్టి కాకపోయినా, చేపట్టబడిన ఇటువంటి చర్య ఇరువురు గ్రంథకర్తల అధికారమును స్థిరపరచడానికి ఉన్ముఖమై యుండవచ్చు. ఇంతకూ, ఏ పత్రిక తొలుత వెలువడిందో చెప్పడం, అంతగా పట్టించుకొనదగిన విషయం కాదు. ఈ పత్రికలు రచింపబడిన తేదీ గూర్చి మనము నిశ్చయతగలవారమై యుండలేకపోతున్నాము గనుక, వారు, ఉదాహరణ యాకోబు, వారెదుర్కొనిన హింసల మూలాన క్రైస్తవులు చెదరిపోయిన సందర్భంలో, తొలి దశలో ఉండిన యూదులైన క్రైస్తవులను సంబోధించినట్లయితే, వాటి మధ్య గల సామ్యములు అర్థంచేసికోడానికి కష్టమైనవి కావు. శ్రేష్ఠమైన నిదర్శనము లేకపోవుటనుబట్టి, రెండు పత్రికలు కూడ సంఘ చరిత్రలోని తొలి రెండు దశాబ్దముల ముగింపు కాలములో వ్రాయబడియుండునని మేము సూచిస్తున్నాము. ఆది సంఘమును గూర్చి మనకు తెలిసియున్న వివరముల ఆధారంగా ఇటువంటివైఖరి విశ్వసనీయమైనదని స్పష్టమవుతుంది.

యూదయ దేశానికి ప్రక్కప్రక్కనే ఉండిన యూదుల సమాజములలో సంఘం తొలి సంవత్సరములలో బహు వేగంగా విస్తరించిందనే విషయాన్ని అపొస్తలుల కార్యముల గ్రంథం ఇచ్చుచున్న సాక్ష్యము సుస్పష్టం చేస్తుంది. గ్రీకు భాష మాటలాడుచుండి పాలస్తీనాకు సమీపమున గల ప్రదేశలకు తొలి రోజుల్లోనే చెదరిపోయిన యూదుల మధ్య క్రైస్తవ్యము వ్యాపించిందని విశ్వాసులను పట్టుకొని బంధించి తీసికొని రావలెనని సౌలు దమస్కునకు వెళ్లిన పయనం నుంచి స్పష్టమవుతుంది (అపొస్తులుల కార్యములు 9:1, 2). గలతీయులకు 2:1లో తెలుపబడుతున్న పదునాలుగు సంత్సరముల వ్యవధిని పరిగణలోనికి తీసికొనగలుగునట్లు, పౌలు మారుమనస్సు నొందిన తేదీని మనము దరిదాపుగా క్రీస్తు మరణించిన తొలి ఐదు సంవత్సరముల లోపలే లెక్కించవలెను. అనగా, యేసు క్రీస్తు సిలువవేయబడిన ఐదు సంవత్సరముల లోపలే, క్రైస్తవ విశ్వాసమును హత్తుకొనిన దమస్కు ప్రాంతంలోని యూదుల సంఖ్య, యెరూషలేములో నున్న అధికారుల దృష్టిని ఆకర్షించునంతగా అధికమయ్యిందని దీని అర్థం. దీనికి తోడుగా, చెదరిపోయిన యూదుల నడుమ క్రైస్తవ్యము తోలి రోజుల్లో వ్యాపించిన విస్తరణకు సంబంధించిన రుజువు, విశ్వాసులైన యూదులు యెరూషలేములో నుంచి చెదరిపోవుట గూర్చిన నివేదిక ద్వారా లభించుచున్నది. స్తెఫెను మరణానంతరము చెదరిపోయినవారు అంతియొకయ దేశ పరిసర ప్రాంతములలో నున్న అన్యజనులకు సువార్తను ప్రకటించుచుండగా, యూదుల సమాజములలోనికి సహితం సువార్త చొచ్చుకొని వెళ్లిందనేది స్పష్టంగా తెలియుచున్నది (అపొస్తులుల కార్యములు 11:19, 20).

యేసు క్రీస్తు సిలువవేయబడిన తరువాతి తొలి రెండు దశాబ్దములలో యూదులైన క్రైస్తవులు ఉత్తర దిక్కున అంతియొకయ మరియు తూర్పు దిక్కున దమస్కు ప్రాంతముల వరకుండిన యూదులకు సంబంధించిన అనేక సమాజమందిరములలో గమనార్హమైన అంశీభూతమై యుండిరని చెప్పుకొనడం క్షేమకరమైన తుది అభిప్రాయమవుతుంది. ఇంతేగాక, ఈ ప్రాంతములోని క్రైస్తవ సందేశము సవాలుచేయబడకుండ వదిలిపెట్టబడునట్లు యెరూషలేములోని యూదుల అధికారులు అనుమతించారనేది సంభావ్యము కాదు. క్రైస్తవ సందేశ యూదయ దేశమునకు ఉత్తరమున నున్న సిరియాలోని అనేక సమాజమందిరములలో చాలా అస్తవ్యస్తమైన పరిస్థితులను కలుగజేసి యుండవచ్చు. రక్తపాతమును ఆపుజేయుటకుగాను యూదులైన అధికారులు పంపినవారిలో సౌలు ఒక్కడే కాదని ఒకరు సందేహించవచ్చు. ఇంతేగాక, ఆటుపోటుల వంటి సువార్త విస్తరణ అలలను ఆపుజేయడానికి లేదా అడ్డుకోడానికి యేరూషలేములోని అధికారులు పూర్తిగా పశుప్రాయమైన బలప్రయోగానికే – క్రైస్తవులను బంధించుట, చెరసాలలో వేయుట, మరియు చంపుటకు – పాల్పడ్డారనేది సంభావ్యము కాదు. అపొస్తులులకు గాని వారి ప్రతినిధులకు గాని యేసు క్రీస్తు సిలువవేయబడునట్లు తలెత్తిన పరిస్థితులు తెలియవని సాధికారంతో బోధించగలిగిన బోధకులను కూడ వారు పంపియుందురు లేదా ప్రోత్సహించి యుందురు. అసలు విషయం, ఎరుక/జ్ఞానమై యుండింది. నడమంత్రపు సిరిగా వచ్చాడని ఎంచబడిన ఈ గలిలయుని మరణమునకు దారి సరాళము చేయుబడునట్లు యెరూషలేములో ఏంజరిగిందో క్రీస్తును ప్రబోధించినవారికి తెలియలేదు.

యెరూషలేము నుంచి వచ్చి క్రైస్తవ మిషనెరీల ప్రభావమును ఆపుజేయడానికి ప్రయత్నించిన యూదులైన ఉపదేశకులతో పాటు, చెదరిపోయి క్రైస్తవ సందేశమును

విశ్వసించినవారిలో కొందరు యూదులు వారు నూతనంగా కనుగొనిన సత్యమును, విశ్వాసమును, స్వేచ్ఛను సుదూర ప్రాంతములకు తీసికొని వెళ్లడానికి ఉన్ముఖులై యుండిరనేది కూడ సంభావ్యమే. పాలస్తీనాలోని మరియు చెదరిపోయినవారి యూదా మతము బొత్తిగా విభిన్నమైనవై యుండినవని విద్యావేత్తలు స్పష్టంగా తెలిపారు.[4] వారి పితరుల విశ్వాసము అన్యజనుల మతములు మరియు నీతికి ఎక్కువ అంగీకారమైనదై యుండవలెనని ఆశించినవారు అనేక సమాజమందిరములలో ఉండిరనేది సంభావ్యమే. వారు కూడ, యెరూషలేములోని యూదుల అధికారులకుండిన భిన్నమైన హేతువులనుబట్టి, అపొస్తలులు మరియు యెరూషలేము లోని సంఘ నాయకత్వము కలిగియుండిన దానిని మించిన తెలివిని / ఎరుకను సాధికారంతో అన్వయించుకున్నారు. అన్యమతారాధికుల తత్త్వములతో సరసాలాడినవారు క్రైస్తవ బోధకుల ఆక్రమణలు ప్రస్తుత మతపరమైన వాతావరణమునకు ఎక్కువ సానుకూలముగా నుండు దృక్పథములు వ్యక్తము చేయబడునట్లు అవి తెరువబడిన ద్వారములై యుండినవని తెలుసుకున్నారు. ఇతర విషయాలతో పాటు, క్రైస్తవ ఉపదేశములు అతిగా సడలింపబడిన నీతి నియమముల నిబంధనల విషయంలో తెరువబడిన ద్వారములై యున్నవని వారు ఎంచారు.

విమర్శకు ప్రత్యేకంగా తావిచ్చినది అపొస్తలిక సందేశమునకు సంబంధించిన ఒక విషయముండింది. యేసు తిరిగి వచ్చునని అపొస్తలుడు వాగ్దానం చేసాడు, కాని ఆయన తిరిగి రాలేదు. అపొస్తలుల ఎరుకను, పునరుత్థానము గూర్చి వారిచ్చిన సాక్ష్యమును, క్రైస్తవ సందేశంలో అంతర్నిహితమై యున్న నీతి సుత్రములను, మరియు ప్రభువు తిరిగి వచ్చునను వాగ్దానమును పునరుద్ఘాటించడానికి యూదా తన పత్రికను రచించాడు మరియు పేతురు రెండవ పత్రిక అని మనము పిలుచుకునే దానిని పేతురు రచించాడు (2 పేతురు 3:11-13). యూదా పత్రికలో, ప్రభువు తిరిగి వచ్చుట గూర్చి అబద్ధ బోధకులు వాదోపవాదములు చేసారనే విషయం స్పష్టంగా తెలుస్తుంది, అయితే ఇది వారు "మన అద్వితీయ నాధుడును, ప్రభువునైన యేసుక్రీస్తును విసర్జించుచుండిన" దాని ధ్వనింపై యుండవచ్చు (యూదా 4). విషయం ఇదైయున్నట్లయితే, పేతురు రెండవ పత్రిక, యూదా పత్రిక, మరియు యాకోబు పత్రిక ఆది సంఘ తొలి రోజుల తేదీ నాటివని, బహుశా నాలుగవ దశాబ్దము ముగింపు లేదా ఐదవ దశాబ్దము తొలి రోజులను సూచించుట సహేతుకమవుతుంది.

పేతురు రెండవ పత్రిక మరియు యూదా పత్రిక ఒకే విధమైన పరిస్థితులను పేర్కొనుచున్నట్లయితే, అవి దాదాపు సమీపముగా నుండిన ఒకే సమయంలో వ్రాయబడినవని అనుకొనడం హేతుబద్ధమైనదవుతుంది. పేతురు రెండవ పత్రిక యూదా పత్రిక కంటె ఎక్కువగా హెల్లేనీయుల భాషను ప్రయోగించుచున్నది, కాని అది యూదులకు సంబంధించిన ఆలోచనా ప్రపంచాన్ని కూడ ఆరోపించుకొనుచున్నది. హెల్లేనీయుల సంస్కృతిలో సంపూర్తిగా నిమగ్నమైపోయినవారు అనేక మంది యూదులుండిరి, కొందరు సిరియా / పాలస్తీనాలో ఉండిరి. గనుక హెల్లేనీయుల భాష ప్రయోగింపబడింది గనుక అది యూదేతరులైన శ్రోతలకు కొరకు ఉద్దేశింపబడిందని చెప్పుకొనాల్సిన అవసరం ఏర్పడదు.

## మతభ్రష్టుల స్వభావము మరియు ప్రవర్తన

తాను వాస్తవంగా రచించిన విషయాల కంటె భిన్నమైన ఉత్తరము వ్రాయాలని యూదా మనస్సులో ఉండినట్లు అగుపించడం యూదా పత్రిక యొక్క ఒక విలక్షణమైన గుణలక్షణమైయున్నది. తక్షణం తానెదుర్కొనుచుండిన క్లిష్టపరిస్థితినిబట్టి ఆయన అబద్ధ బోధకుల గూర్చి సంబోధించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పేతురు రెండవ పత్రికలో వలెనే, అబద్ధ బోధకులు బోధించిన విషయాల గూర్చి కంటె, వారు ఎటువంటి గుణ లక్షణములు గలవారై యుండిరో దాని గూర్చి ఎక్కువగా చెప్పబడి యున్నది. వారు ధైర్యవంతులు, అహంకృతమైనవారు, అధికంగా శరీరాశలనే సంతృప్తిపర్చుకొనుచున్న వారై యుండిరి (యూదా 16; 2 పేతురు 2:14). వారు కృపను గూర్చిన సిద్ధాంతమును అపార్థం చేసికొనినట్లు స్పష్టంగా అగుపిస్తుంది (యూదా 4, 12, 13; 2 పేతురు 2:19). వారు శరీరేచ్ఛలతో కూడిన అతిలాలసత్వమునకు విచ్చలవిడిగా చనువిచ్చుట మాత్రమే కాదు, కాని అతిలాలసత్వము అనుమతింపబడిన క్రైస్తవ ప్రవర్తనయే అని వారుపదేశించుచుండిరి.

దేవుడు దేవదూతలకు తీర్పు తీర్చును యూదా మరియు పేతురు పరోక్షంగా ప్రస్తావించారు (యూదా 6; 2 పేతురు 2:4). అబద్ధ బోధకులు వారిని గూర్చి కొంత భ్రష్టమనస్తత్వమునకు హితవు పలికారని కొందరు తమ తుది అభిప్రాయమును వెల్లడించడానికి ఇది దారి తీసింది. ఆధ్యాత్మిక విద్వావాద ప్రబోధాల్లో దేవునికిని మానవునకును మధ్య కార్యకలాపములను నిర్వహించు ప్రాణులు ప్రాముఖ్యంగా పేర్కొనబడుచుండినందునుబట్టి, దీనిని కొందరు ఆధ్యాత్మిక విద్వావాద సంబంధమైన ప్రభావానికి సూచనగా పరిగణించారు. ఏది ఏమైనా, దేవుడు దేవదూతలకు తీర్పు తీర్పునకు సంబంధించిన చింతన గూర్చి ఈ కాలములో రచింపబడిన యూదులకు సంబంధించిన రచనలలో సమృద్ధియైన సాక్ష్యమున్నది. దేవదూతల గూర్చిన ప్రస్తావనలు ఆధ్యాత్మిక విద్వావాద ప్రభావమునకు స్వయంచాలకమైన సంకేతము కావు.

## అప్రామాణిక రచనలను యూదా ఉపయోగించుకొనుట

బహుశా క్రొత్త నిబంధన గ్రంథకర్తలలో అందరి కంటె ఎక్కువగా, అప్రామాణికమైన యూదులకు సంబంధించిన వాఙ్మయమును యూదా ఆధారంచేసుకున్నాడు, ఒక సంగతి, "ప్రధాన దూతయైన" మిఖాయేలునకును, మోషే యొక్క శరీరమును గూర్చి అపవాదికిని మధ్య గల ఒక వివాదమును ఈ పత్రిక పరోక్షంగా ప్రస్తావిస్తుంది (వచనము 9), ఈ వివాదము పాత నిబంధనలో ఎచ్చోటయైనను వర్ణింపబడలేదు. మోషే యొక్క శరీరమని భావింపబడుచుండిన విషయం ఆది క్రైస్తవ ప్రపంచంలో ప్రఖ్యాతిగాంచిన ఒక రచనలో సంపూర్తిగా వర్ణింపబడిన ఒక సంఘటనను గ్రంథకర్త ప్రస్తావించాడని విస్తృతంగా విశ్వసింపబడుతుంది. ఏది ఏమైనా, ఇందు గూర్చిన అనిశ్చయతయే అధికంగా ఉన్నది.

మోషే యొక్క శరీరమును గూర్చిన తర్కమునకు సంబంధించిన ఏ ఒక్క ప్రతియైనా నిలిచియుండుట అనిశ్చయమైనదిగా నున్నది. మోషే నిబంధన మరియు మోషే శరీరమును గూర్చిన తర్కమని బ్రతికిబయటపడి పరిపరివిధాలుగా ప్రసిద్ధికెక్కిన గ్రంథం ఒకటున్నది. కాలక్రమేపి అందులోని కొంత భాగం మాత్రమే యింకా నిలిచియున్నది. ఈ గ్రంథము రచింపబడిన తేదీ కచ్చితంగా తెలియదు. అది మక్కాబీయుల రాజ్యపాలన కాలము నాటిదని

కొందరు చెప్పుదురు, క్రీ.శ. రెండవ శతాబ్దము నాటిదని యింకొందరు చెప్పుదురు. శేషంగా బ్రతికిబయటపడిన భాగం, మోషే చేత యెహోషువకు ఇవ్వబడిన వీడ్కోలు హెచ్చరిక భావాన్ని బాహాటంగా కలిగిస్తుంది. అందులో "మోషే శరీరమును గూర్చి" ఉంటుందని ఒకడు ఆశించునది, మోషే పరలోకమునకు ఎత్తబడిన విషయమేదియు పేర్కొనబడలేదు. మన వరకు వచ్చిన భాగంలో, మోషే శరీరము కొరకు ప్రధాన దూతయైన మిఖాయేలు మరియు అపవాది పోట్లాడుట గూర్చిన కథ ఏదియు లేదు. బ్రతికి బయటపడిన గ్రంథంలో ఈ కథ ఉండియుండదు, లేదా మొత్తానికే నశించిపోయిన ఏదో ఒక గ్రంథం గూర్చిన యూదా ప్రస్తావించుచుండవచ్చు. ఆది సంఘ గ్రంథకర్తలు మోషే శరీరమును గూర్చిన తర్కము అని వారు పిలిచిన రచనను సూచించారు.[5] ఆ రచన మరియు మనము కలిగియున్న రచన ఒకటేనో కాదో కచ్చితంగా తెలియదు.

1వ హానోకు లేదా ఐతియొపీయుడైన హనోకు అని ప్రసిద్ధిగాంచిన ఒక రచన గూర్చి యూదా స్పష్టంగా ఎత్తి చూపించాడు. ఈ రచన విస్తృతంగా ఉపయోగించుకొనబడిందనియు, యూదులైన ఆది క్రైస్తవ ప్రపంచంలో మాననీయంగా గౌరవింపబడిందనియు చెప్పుకోడానికి రుజువులున్నవి. మూల గ్రంథ పాఠం, అది ప్రామాణీకమైనదని పరిగణించుచున్న ఐతియొపియ సంఘం చేత మొత్తంగా భద్రపర్చబడి యున్నది. ఐతియొపియుల భాషకు వెలుపల, ఈ గ్రంథం కొంత వరకు గ్రీకు మరియు లాటిన్ భాషలోని చేతిరాత ప్రతులుగా నిలిచియుంటున్నది. 1 హనోకు 1:9ని యూదా ఉల్లేఖించి చెప్పాడు. హనోకు గ్రంథం ఒక జటిలమైన రచనయై యున్నది, అది తనంతట తాను హనోకు, అనగా ఆదాము వంశావళిలో ఏడవ తరమునకు చెందిన వాని రచనగా నివేదించుకుంటుంది. అదొక అవిభక్త రచనయై యున్నది, దీని తొలి భాగం బహుశా క్రీ.పూ. 170లో రచింపబడి యుండవచ్చు. దానిలోని తరువాతి భాగాలు క్రీస్తు తరువాత రచింపబడినట్లు తెలుస్తుంది. ఈ రచన, ఇతర విషయాలతోపాటు, యూదులైన వారి చరిత్రను వర్ణిస్తుంది. రాబోవు కాలంలో దేవుడు దుర్మార్గులకు తీర్చు తీర్పు గూర్చి తెలియజెప్పు అలౌకిక దర్శనమునకు సంబంధించిన రచనయై యున్నది. (యూదా, హనోకులో నుంచి ఎత్తి చెప్పుటలో గల అంతర్భావముల గూర్చిన అదనపు వివరణాత్మకమైన చర్చ నిమిత్తం, 14, 15వచనములపై గల వ్యాఖ్యానము చూడుము.)

## సంక్షిప్త వర్ణన

I. శుభాభివందనములు: పిలువబడిన వారికి (వచనములు 1, 2)

II. పత్రిక యొక్క ఉద్దేశమును నిర్వచించుట (వచనములు 3, 4)
  - A. విశ్వాసము విషయమై మనఃపూర్వకంగా పోరాడుట (వచనము 3)
  - B. అబద్ధ బోధకులు సంఘములోనికి చొరబడుట (వచనము 4)

III. అబద్ధ బోధకులను నిరసించుట (వచనములు 5–16)
  - A. అవిధేయుల పట్ల దేవుని ఖండన (వచనములు 5–7)
    1. అవిశ్వాసులైన ఇశ్రాయేలీయులు (వచనము 5)
    2. తిరుగుబాటుచేయు దేవదూతలు (వచనము 6)
    3. దుర్నీతిపరమైన సొదొమ మరియు గొమొఱ్ఱా పట్టణములు (వచనము 7)

B. అబద్ధ బోధకుల గూర్చిన వర్ణన (వచనములు 8-13)
   1. అధికారమును నిరాకరించుట (వచనము 8-10)
   2. దేవుని తీర్పు క్రిందకు వచ్చుట (వచనము 11)
      a. "కయీను నడిచిన మార్గము"
      b. "బిలాము నడిచిన తప్పు త్రోవ"
      c. "కోరహు చేసిన తిరస్కారము"
   3. స్వార్థపరత్వముగలవారు, నిష్ఫలులు, మరియు దుర్నీతిపరులు (వచనములు 12, 13)
      a. "దొంగ మెట్టలు"
      b. "నిర్జల మేఘములు"
      c. "కాయలు రాలి ఫలముల లేని వృక్షములు"
      d. "సముద్రము యొక్క ప్రచండమైన అలలు"
      e. "మార్గము తప్పి తిరుగు చుక్కలు"
C. భక్తిహీనుల తీర్పు గూర్చిన హనోకు ప్రవచనము (వచనములు 14-16)

IV. ఒక తారతమ్యము: విభజించు పరిహాసకులు, వారికి ఎదురుకక్షిగా, విశ్వసనీయులైన విశ్వాసులు (వచనములు 17-23)
A. విభజించు పరిహాసకులకు విరోధమైన హెచ్చరిక (వచనములు 17-19)
   1. అపొస్తలుల హెచ్చరిక (వచనములు 17, 18)
   2. వీరిని గూర్చిన వర్ణన (వచనము 19)
      a. "భేదములు కలుగజేయువారు"
      b. "ప్రకృతి సంబంధులు"
      c. "పరిశుద్ధాత్మ లేనివారు"
B. విశ్వసనీయమైన విశ్వాసులకు హెచ్చరికలు (వచనములు 20-23)
   1. మిమ్మును మీరు విశ్వాసములో కట్టుకొనుడి (వచనములు 20, 21)
      a. "పరిశుద్ధాత్మలో ప్రార్థన చేయుడి"
      b. "దేవుని ప్రేమలో నిలుచునట్టు కాచుకొనుడి"
      c. "ప్రభువగు యేసుక్రీస్తు కొరకు కనిపెట్టుడి"
   2. ఇతరుల యెడల కనికరముగలవారును, అగ్నిలో నుండి లాగినట్టు కొందరిని రక్షించుడి (వచనములు 22, 23)

V. ముగింపు స్తుతిగీతము (వచనములు 24, 25)

---

సూచనలు

[1]J. N. D Kelly, *A Commentary on the Epistles of Peter and Jude*, Black's New Testament Commentaries (London: Adam & Charlies Black, 1969), 227 చూడుము. "యూదా పత్రిక యొక్క ప్రాధాన్యత నేడు ఏకగ్రీవంగా అంగీకరింపబడినదంతా అయియున్నదని" కెల్లి చెప్పుతున్నాడు. [2]Richard J. Bauckham, "Jude, Epistle of," in *The Anchor Bible Dictionary,* ed, David Noel Freedman (New York: Doubleday,

1992), 3:1102 చూడుము. యూదా పత్రికను చదివిన తొలి పాఠకులు అన్యజనుల వాతావరణంలో నివసించుచుండినవారు, యూదులైన క్రైస్తవులై యుండిరని బౌక్‌హ్యామ్ సూచిస్తున్నాడు. [3]John H. Elliot, "Peter, Second Epistle of," in *The Anchor Bible Dictionary*, ed, David Noel Freedman (New York: Doubleday, 1992), 5:287 చూడుము. పేతురు రెండవ పత్రిక యొక్క తొలి పాఠకులు సంస్కృతిపరంగా హెల్లేనీయులకు సంబంధించిన బహుముఖ వాతావరణంలో జీవించుచుండిరని ఎల్లియొట్ తర్కిస్తున్నాడు. [4]ఉదాహరణంగా, లియోనార్డ్ రోస్ట్ చేత పరిశీలనగా పరీక్షింపబడిన గ్రంథముల, *Judaism Outside the Hebrew Canon*, trans. David E. Green (Nashville: Abingdon, 1971, వైవిధ్యము గూర్చి యోచించండి. [5]Kelly listed Clement of Alexandria, Origen, and others. (Kelly, 265.)